నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 20, జనవరి 2024




## బోల్తా పడిన గ్యాస్ సిలిండర్ లారీ

తప్పిన పెను ప్రమాదం



2 లో..

# నాణ్యత లోపంతో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి



- సోమవరం వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలింది
- కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు చెల్లించాలి
- గాయపడ్డ కూలీలను గాలికి వదిలేసిన కాంట్రాక్టర్
- కూలీలపై దాడికి ప్రయత్నించిన సిబ్బంది.
- సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో కార్మికులు, ప్రజలు ధర్నా.
- ఎస్ఐ మేడా ప్రసాద్ హామీతో ఆందోళన విరమణ



వైరాసూర్యమేజర్ న్యూస్: ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా వైరా సమీపంలోని సోమవరం గ్రామం వద్ద నిర్మితమవుతున్న బ్రిడ్జి కూలిన సంఘటనలో నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తుందని, నేషనల్ హైవే అథారిటీ అధికారుల పర్యవేక్షణలో





2 లో..

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



2 లో..

## 21 ,22 తేదీలలో ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలు



7 లో..

## వైభవం కోల్పోతున్న 'బోనకల్ శివాలయం'



8 లో..

- బిల్లు కట్టడం లేదని విద్యుత్ కనెక్షన్ కట్
- దూప దీప నైవేద్యాలకు చిల్లి గవ్వ లేక ఇబ్బందులు
- ప్రభుత్వ భవనాలకు దేవుని భూమి....తరిగిపోయిన ఆస్తి
- ప్రాచుర్యాన్ని కోల్పోతున్న పురాతన శివాలయం

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలి

- ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు
- నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

2 లో..



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) -
కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.

# నాణ్యత లోపంతో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి



జరగాల్సిన పనులు కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్ల సిబ్బంది పర్యవేక్షణలో జరుగుతున్నాయని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం అన్నారు. గురువారం సాయంత్రం స్లాబ్ వేసిన అనంతరం కూలిన బ్రిడ్జి పనులను సిపిఎం జిల్లా బృందం శుక్రవారం ఉదయం పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన వలస కూలీలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ అధికారులు పర్యవేక్షణలో జరగాల్సిన పనులు కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా జరుగుతున్నాయని, జిల్లా, రాష్ట్ర అధికారులు కూడా జోక్యం చేసుకునే పరిస్థితి లేకుండా ఉందని, వేలాది కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న జాతీయ రహదారి గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల్లో జరుగుతున్న నాణ్యత లోపంకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. స్లాబ్ అనంతరం కూలిన బ్రిడ్జి మెటీరియల్స్ అర్ధరాత్రి సమయంలో అక్కడ నుంచి కాంట్రాక్టర్ తొలగించడం పలు అనుమానాలకు తావు ఇస్తుందని అన్నారు. బ్రిడ్జి కూలిన సంఘటనలో గాయపడిన ఐదుగురు కార్మికులను మొక్కుబడిగా ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి వదిలేశారని, గాయపడ్డ కార్మికులు బ్రిడ్జి సమీపంలోనే ఉంటూ కన్నీళ్లు కారుస్తూ ఇంటికి వెళ్ళి పోతామని, మాకు రెండు నెలల కూలీ డబ్బులు ఇవ్వాలని మొర పెట్టుకున్నా అలకించే వారు లేకుండా పోయిందని అన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ కు చెందిన వలస కూలీలతో పనులు చేయిస్తూ రెండు, మూడు నెలల పాటు వేతనాలు చెల్లించకుండా, తీవ్ర గాయాలైన పట్టించుకోకుండా వారిని కుటుంబాల దగ్గరకు వెళ్లనీయకుండా అత్యంత నిర్బంధంలో పనులు చేయిస్తున్నారని అన్నారు. గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, పెండింగ్ వేతనాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

**కూలీలపై దాడికి ప్రయత్నించిన సిబ్బంది.**

ప్రమాదంలో గాయపడిన కూలీలు బ్రిడ్జి సమీపంలో ఉన్న ఆఫీసులోకి వెళ్లి వివరాలను అడగడానికి ప్రయత్నించగా అక్కడ ఉన్న అధికారులు, సిబ్బంది తమకేమీ తెలియదని, కార్మికులకు జీతాలు కూడా చెల్లించే బాధ్యత మాది కాదని, కూలిన బ్రిడ్జి విషయంలోనూ వివరాలు లేవని కార్మికులపైన దాడి చేయడానికి ప్రయత్నించగా అక్కడున్న మీడియా సిబ్బంది, సిపిఎం నాయకత్వం అడ్డుకున్నారు. అనంతరం వలస కూలీలకు న్యాయం చేయాలని గ్రీన్ ఫీల్డ్ ఆఫీస్ ఎదుట కార్మికులు, ప్రజలు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. వైరా ఎస్ఐ మేడా ప్రసాద్ ఆందోళన వద్దకు చేరుకుని గాయపడిన కూలీలకు మెరుగైన వైద్యం అందించేందుకు, కార్మికుల బకాయి వేతనాలు చెల్లించడానికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు చింతనిప్పు చలపతిరావు, తూము సుధాకర్, బాజోజు రమణ, ఎస్.కె జమాల్ సాహెబ్, హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, గుడిమెట్ల మోహన్ రావు, వెల్పుల మైకెల్, వడ్లమూడి మధు, ఎస్.కె నాగుల్ పాషా, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలి





కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు భరోసా కల్పించి,పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి,పీడీఏస్ బియ్యం అక్రమరవాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని అమ్మే వ్యక్తులతో పాటు గంజాయికి అలవాటుపడిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరగాళ్లు అమాయకుల వద్ద నుండి డబ్బులు దోచుకోవడానికి కొత్త పుంతలు తొక్కుతున్నారని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మహిళలపై అఘాయిత్యాలను అరికట్టటానికి ఏర్పాటు చేసిన షీ టీమ్స్ ఆవశ్యకతను గురించి వివరిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ.విజయ్ బాబు, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య , జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మిర్చి కొనుగోలు విషయం లో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



ఖమ్మం, (సూర్య బ్యూరో) మిర్చి కొనుగోలు విషయమై రైతులను ట్రేడర్లు మోసం చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్ శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి, మిర్చి కొనుగోళ్ళను తనిఖీ చేశారు. మిర్చి రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంత మేర దిగుబడి వచ్చింది, ఎంత ధర వస్తుంది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాణ్యమైన మిర్చికి ధర తగ్గిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మార్కెటింగ్ సంచాలకులు, ఉన్నతాధికారులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కీ వచ్చి, మిర్చి ధర విషయమై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నాణ్యత మేరకు ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్నట్లు, ఇట్టి విషయమై ముగ్గురు వ్యవసాయ అధికారులు, తాల్, వైరస్ నాణ్యత ప్రమాణాల పరీక్షకు ఉద్యానవన శాఖ నుండి సాంకేతికున్ని వ్యవసాయ మార్కెట్ లో నియమించినట్లు, వీరు మార్కెట్ లో రైతులకు పూర్తి సమయం అందుబాటులో ఉంటారని తెలిపారు. జెండా పాట రూ. 20 వేలు ఉండగా, శుక్రవారం రూ. 20 వేల 5 వందలకు ధర పలికిందన్నారు. గురువారం రూ. 21 వేల 3 వందల ధర పలికినట్లు ఆయన తెలిపారు. వైరస్, తుఫాను వల్ల నాణ్యత తగ్గిన మిర్చి రూ. 13 నుండి 17 వేల ధర వచ్చిందన్నారు. ధాన్య కొనుగోలులోలా మిర్చి కొనుగోలులో తేమ శాతంపై చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యత పేరుపై రైతులను ట్రేడర్లు నష్టపరిస్తే చర్యలు తప్పవని, వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, పిడి ఎంఐపి రమణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బజారు, అధికారులు తదితరులు ఉన్నారు.

## బోల్తా పడిన గ్యాస్ సిలిండర్ లారీ

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... పెనుబల్లి మండలంలో గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తాపడటంతో స్థానిక గ్రామస్తులు భయభ్రాంతులకు గురి అయ్యారు. పెనుబల్లి మండలంలోని తుమ్మలపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిపై విజయవాడ వైపు వెళుతున్న గ్యాస్ సిలిండర్ లారీ అదుపుతప్పి డివైడర్ను ఢీకొని రహదారికి అడ్డంగా బోల్తా పడింది. గ్రామం వద్ద గ్యాస్ సిలిండర్ తో వెళ్తున్న లారీ ప్రమాదానికి గురవడంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. లారీలోని గ్యాస్ సిలిండర్లు ఖాళీ సిలిండర్లు అని తెలియడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో రోడ్డు డివైడర్ రోలింగ్ ధ్వంసం కాగా ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది.

**MISSING**

శ్రీమతి కొమ్మినేని ఝాన్సీరాణి, భర్త: రమేష్, ఇం.నెం: 10-4-90, మామిళ్ళగూడెం, ఖమ్మంకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం: 265/2012 కాగితములు మరియు ప్రాంసరీ నోట్స్ ది. 15-05-2023న ఇల్లు మారుతుండగా పోయినవి. కావున ఎవరికైన దొరికినను లేదా సమాచారం తెలిసినను ఈ క్రింది ఫోన్ నెంబర్కు సమాచారం ఇవ్వగలరని మనవి.

Cell: 9032963856

# ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





ఖమ్మం,(సూర్య బ్యూరో)

ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. రెగ్యులర్ గా కళాశాలకు వస్తున్నది, తరగతులు జరుగుతున్న తీరు, లెక్చరర్లు అన్ని సబ్జెక్ట్ లకు ఉన్నది అడిగి తెలుసుకున్నారు. పుస్తకాలు ఇచ్చారా, పరీక్షలకు సన్నద్ధం అయ్యారా, ఐఐటి, జెఇఇ బుక్స్ ఇస్తున్నారా, ఇంటర్ తదుపరి ఏ కోర్స్ చేయదలచింది, ఏ కళాశాలలో చేరదలచింది అడిగి తెలుసుకున్నారు. ముందే భవిష్యత్ లక్ష్యం పై పూర్తి అవగాహనకు రావాలన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్, ఎంసెట్ ఓరియెంట్ గా తరగతుల నిర్వహణ ఉండాలన్నారు. లైబ్రరీలో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులతో నీట్, ఎంసెట్ కి అప్లై చేయించాలన్నారు. ఇంటర్ కెరీర్ ఎంపికకు వారధి అని, విద్యార్థులకు భవిష్యత్ కెరీర్ పై అవగాహన కల్పించాలన్నారు. డ్రాప్ అవుట్ లు లేకుండా చూడాలన్నారు. సౌకర్యాల పరంగా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు ఆయన అన్నారు. అధ్యాపకులు తమ స్వంత పిల్లలపై ఎలాగైతే శ్రద్ధ తీసుకుంటారో, అలాగే కళాశాల పిల్లలపై శ్రద్ధ పెట్టాలని, వారి భవిష్యత్ తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటి, సంరక్షించాలన్నారు. పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. పరంజ్యోతి, జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, విద్యాశాఖ ఇఇ నాగేశం, నేలకొండపల్లి ఎంపిడివో జమునా రెడ్డి, తహసీల్దార్ అనురాధ బాయి, అధికారులు తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి 8వ తెలంగాణ రాష్ట్ర దంత వైద్యుల వార్షిక సదస్సు




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ )

ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐ డి ఏ) ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో 8వ తెలంగాణ రాష్ట్ర దంత వైద్యుల వార్షిక సదస్సును ఖమ్మం లోని ఎస్ ఆర్ డిజి స్కూల్ లో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ కుతుంబాక శ్రీరామ్ , సెక్రటరీ డాక్టర్ నాగుబండి కిరణ్ కుమార్ తెలిపారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం లో తొలిసారిగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు . ఈ సదస్సు ప్రారంభం కార్యక్రమానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ని సుమారు 2 వేల మంది దంత వైద్యులు హాజరు కానున్నారని తెలిపారు. దంత వైద్య రంగంలో నూతన, అత్యాధునిక శిక్షణ విధానాలను. ఆయా రంగాల్లోని ప్రముఖ నిష్ణాతులైన వైద్యులు వివరించనున్నట్లు తెలిపారు. దీనితో పాటు నూతన పరికరాలను ప్రదర్శించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సు కు దంత వైద్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైద్యులు సిహెచ్ విఆర్ నాగేశ్వరావు, డాక్టర్ పి. వెంకటేశ్వర్రావు, కిషోర్ గౌడ్, సునీల్ పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ పైన కేసు బుక్ చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలి

**-క్వాలిటీ కంట్రోల్ అధికారులు స్పందించాలి.**

**-గాయపడిన కూలీలకు పది లక్షల నష్టపరిహారం చెల్లించాలి.**

**-సిఐటియు, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కమిటీల డిమాండ్**



వైరాసూర్యమేజర్ న్యూస్::

వైరా నుండి మధిర వెళ్లే రహదారిలో సూర్యాపేట - దేవరపల్లి హైవే నిర్మాణంలో జరుగుతున్న అండర్ పాస్ బ్రిడ్జి స్లాబు వేస్తున్న సమయంలో గురువారం సాయంత్రం కూలిపోవడం జరిగింది. బ్రిడ్జి స్లాబ్ పని చేస్తున్న బీహార్ నుంచి వచ్చిన వలస కూలీలు నలుగురు తీవ్ర గాయాల పాలు అయ్యారు. బ్రిడ్జి కూలిన ప్రదేశాన్ని శుక్రవారం సిఐటియు జిల్లా నాయకత్వం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకత్వం సందర్శించి బ్రిడ్జి కూలిన ప్రదేశాలను పరిశీలించి వర్కర్స్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరావు, అధ్యక్షులు తుమ్మా విష్ణు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంట్రాక్టర్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి అక్కడ కనిపించిందని, పూర్తి నాణ్యత లోపంతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, క్వాలిటీ కంట్రోల్ వాళ్ళు పట్టించుకున్నట్లు కనిపించడం లేదని, అలాగే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు కూడా నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నట్లుగా లేదని, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నాసిరకం మెటీరియల్ తో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుపుతున్నాడని, అందువలన స్లాబ్ లోడ్ పడగానే పిల్లర్స్ విరిగిపోయి స్లాబ్ కూలిపోవడం జరిగిందని, దీనిని సిఐటియు జిల్లా కమిటీ, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. కాంట్రాక్టర్ పైన వెంటనే చర్యలు తీసుకొని, కాంట్రాక్టర్ పైన కేసు బుక్ చేసి కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. గాయపడిన వర్కర్స్ ను గవర్నమెంట్ హాస్పిటల్ లో చూపించి తీసుకువెళ్లి షెడ్లలో వేశారని, వారికి మెరుగైన వైద్యం కూడా చేయాల్సిన అవసరం ఉందని, గాయాలపాలు అయిన వర్కర్స్ అందరికీ మనిషికి పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా వలస కార్మికులతో వెట్టి చాకిరీ చేపిస్తున్న కాంట్రాక్టర్ పైన చర్య తీసుకోవాలని, వారి వేతనాలు వెంటనే ఇచ్చే విధంగా వెంటనే చర్యలు తీసుకోకపోతే సీఐటీయూ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పోరాడుతుందని తెలియజేశారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి హైవే నిర్మాణంలో ఇప్పుడు బ్రిడ్జి కూలిపోవడం వలన నిర్మాణంలో డొల్లతనం బయటపడిందని, ఇలాగే అనేక బ్రిడ్జిల నిర్మాణం జరుగుతున్నదని, వాటన్నిటిని కూడా వెంటనే క్వాలిటీ కంట్రోల్ అధికారులు పర్యవేక్షణ చేసి నిర్మాణ పనులని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి దీనిపైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జమాల్ సాహెబ్, మేడికొండ నాగేశ్వరరావు, అబ్బాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించండి

## :-ట్రాఫిక్ ఏసిపి సారంగపాణి



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :-

ప్రతి ఒక్క వాహనదారుడు రవాణా వాహన చట్టం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ ఏసిపి సారంగపాణి అన్నారు. సి.పి. ఆదేశాలతో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనదారులకుఖమ్మం మమత%d%ఇందిరానగర్ సెంటర్ లో శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు.నెంబర్ ప్లేట్ లేకుండా నడుపు తున్న ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ ద్వి చక్ర వాహనదారులు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ వాహనానికి ఉండేలా చూసుకోవాలన్నారు. రవాణా వాహన చట్ట నిబంధనలకు లోబడి ప్రతి ఒక్క వాహనదారుడు వెహికల్ ను నడపాలన్నారు.రోడ్డు ప్రమాదాల సమయంలో,వాహనం పార్కింగ్ లో నిలిపినప్పుడు చోరీకి గురైన సమయంలో నెంబర్ ప్లేట్ లేకపోవడం వల్ల వాహనాన్ని గుర్తించడం కష్ట సాధ్యమవుతుం దన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా వారి వాహనాన్ని సంబంధించిన పూర్తి ఆధారాలను,ఇన్సూరెన్స్ ను ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలి అన్నారు.మైనర్లకు తల్లిదండ్రులు వాహనాన్ని ఇవ్వవద్దన్నారు.ముఖ్యంగా వాహనాలకు సైలెన్సర్లను తొలగించి నడపడం నేరమన్నారు.దీనివల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు.హెల్మెట్ తప్పనిసరిధరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అశోక్,ఎస్.ఐ రవి,ఏ.ఎస్.ఐ లు సయ్యద్అమీరలి .రామారావు,సిబ్బందిపాల్గొన్నారు.

# కుప్పకూలిన గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి

## -నాసిరకంఇనుపరాడ్స్ సిమెంటేకారణం

వైరాసూర్యమేజర్ న్యూస్::-

ఖమ్మం జిల్లా వైరా మండలం సోమవరం గ్రామం సమీపంలోని గ్రీన్ఫీల్డ్ హైవే బ్రిడ్జి నాసిరక నిర్మాణంతో బ్రిడ్జి స్లాబ్ కూలిపోయింది . ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే నిర్మాణం పనులను హెచ్జి ఇన్ఫ్రా ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులు బ్రిడ్జి స్లాబ్ ను వేస్తుండగా కుప్ప కూలిపోవడంతో దానిమీద ఉన్న కూలీలు ప్రాణాలు రక్షించుకునేందుకు బ్రిడ్జి పైనుంచి కిందికి దూకేశారు దీంతో పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి దీంతో పెద్ద పెను ప్రమాదం తప్పింది . నాసిరకం ఇనుప రాడ్లు నాసిరకం పనులు నిర్మాణం చేయడం వల్లే ఈ బ్రిడ్జి కూలిందని స్థానికులు ఆరోపించారు ఖమ్మం నుంచి దేవరపల్లి వెళ్లే గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారికి 33 కిలోమీటర్ల వరకు 772 కోట్ల నిధులు కేటాయించారు. ఈ పనులను గత ఏడాది నుంచి పనులు ప్రారంభించారు ముందుగా పలు ప్రాంతాలలో బ్రిడ్జిలను నిర్మాణం చేపడుతూ రహదారి పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది గ్రీన్ఫీల్డ్ వర్క్ పనులలో అధికారుల పర్యవేక్షణ కరువైందని నాసిరకంతో పనులు చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు నిర్మాణంలోనే ఎలా జరిగితే రహదారి పూర్తయ్యేసరికి ఎన్ని ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు ఆరోపించారు ప్రమాద సంఘటన స్థలాన్ని నేషనల్ హైవే అధికారులు పోలీసులు పరిశీలించారు



# పార్లమెంటు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా సంసిద్ధంగా ఉంచాలి

**-జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**






**ఖమ్మం (సూర్య బ్యూరో)**

ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఓటరు జాబితాను రూపొందిం చాలని, తెలంగాణ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్‌లకు సూచించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ, పార్లమెంట్ ఎన్నికల ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్లలో వసతుల కల్పన ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయనసమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని, ఓటరు నమోదు కార్యక్రమంపై స్వీప్ కార్యక్రమాలు చేపట్టి ఓటరు నమోదు శాతం పెంచే దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలను గుర్తించి అన్ని సదుపాయాలు అందుబాటులోఉండాలన్నారు. స్పెషల్ క్యాంపెయిన్ లు నిర్వహించాలని ఆర్డీవో, సంబంధిత అధికారులను ఆదేశించారు. సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు బీఎల్ఓలను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. డూప్లికేట్ ఓటర్లను, ఒకే దగ్గర ఉండే కుటుంబ ఓట్లను తొలగించాలన్నారు. పోలీస్ స్టేషన్లు 2 కి.మీల పరిధి కంటే ఎక్కువ మించొద్దన్నరు. ఫార్మ్ 6, 7, 8 పై వచ్చే కంప్లైంట్స్ అన్ని వేగంగా పూర్తిచేయాలన్నారు. ఎంఎల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు ఫారం 18ని త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఖమ్మం, కల్లూరు అర్.డి.ఓ.లు గణేష్, అశోక్ చక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమ శేఖర శర్మ, మాస్టర్ ట్రైనర్ శ్రీరామ్, డి.డబ్లు.ఎం.ఓ. సుమ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, కలెక్టరేట్ ఎ.ఓ.అరుణ,ఎలక్షన్ సూపరింటెండెంట్ రాంబాబు, తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# అమ్మ హృదయం బరువెక్కింది

**- అమ్మ ప్రేమకు దూరమైన చిన్నారిని ఎత్తుకుని కన్నీరు పెట్టిన ఎం.ఎల్.ఏ డా.మట్టా**

**- అండగా ఉంటామని హామీ**





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఎంత పెద్ద భాద్యతలో ఉన్న అమ్మ, అమ్మే. అమ్మ ప్రేమను పంచటంలో అమ్మకు సాటిరారు మరెవరూ.నాలుగు నెలల చిన్నారి మాతృమూర్తి మందా స్వాతి బాలింత వ్యాదితో మృతి చెంది ంది. విషయం తెలుసుకున్న ఎం.ఎల్.ఏ డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం మండల పరిదిలోని రేజర్ల గ్రామంలో గల మృతిరాలి నివాసానికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు ్ళలర్పించారు.అనంతరం తల్లికి దూరమైన చిన్నారిని తన చేతుల్లోకి తీసుకున్న ఎం.ఎల్.ఏ హృదయం బరువెక్కి కన్నీటీ పర్యం తమైంది. మృతురాలు మందా స్వాతికి జరిగిన ఆపరేషన్ వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఎం.ఎల్.ఏ వెంట నాయకులు సర్పంచ్ ప్రభాకర్, జాతీయ బి.సి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, సుబ్బారెడ్డి, దామోదర్ రెడ్డి, ప్రసాద్ తదితరులున్నారు.

# తమాషా చేస్తున్నారా.....!

**-కాంట్రాక్టర్ అపాయింట్ మెంట్ తీసుకొని రావాలా.....**

**-ఆరు నెలల నుంచి ఒక్క ఇటుక పని కూడా చేయలేదు**

**-రాష్ట్రంలో ఎక్కడ పని చేయకుండా బ్లాక్ లిస్టులో పెడతా**

**-కాంట్రాక్టర్ చేతిలో నువ్వు ఉన్నావా....**

**నీ చేతిలో కాంట్రాక్టర్ ఉన్నాడా.....**

**-టూరిజం ఏఈఈ పై తీవ్ర ఆగ్రహం.....**

**తీరు మారకుంటే సస్పెండ్ చేస్తా**

**-కాంట్రాక్టర్,అధికారిపై జిల్లా కలెక్టర్ తేవా హెచ్చరిక**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అభివృద్ధి పనులు పట్ల నిర్లక్ష్యం..... తీవ్ర జప్యం పై జిల్లా కలెక్టర్ గౌతమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని బౌద్ధ క్షేత్రం వద్ద రూ 1 కొటి వ్యయంతో జరుగుతున్న గెస్ట్ హౌస్ పనులను శుక్రవారం పరిశీలించారు. కాగా కలెక్టర్ వచ్చిన సమయంలో కాంట్రాక్టర్ రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు ఇన్స్ పెక్షన్ చేయాలంటే కాంట్రాక్టర్ అపాయింట్మెంట్ తీసుకొని రావాలా అని ప్రశ్నించారు. గత ఆరు నెలల నుంచి ఇక్కడ ఒక ఇటుక పని చేయకపోవడం పట్ల మండిపడ్డారు. ఎంతకాలం చెప్పు ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇంత నిర్లక్ష్యంగా ఉన్నా కాంట్రాక్టర్ కు బిల్లు ఎలా చేస్తున్నావని టూరిజం ఏ ఈ ఈ మహమ్మద్ నాజీ షా పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు కాంట్రాక్టర్ నీ చేతిలో ఉన్నాడా..... లేక నీవే ఆయన చేతిలో ఉన్నావా అని మండిపడ్డారు. మీ పనితీరు మారకపోతే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. సదరు కాంట్రాక్టర్ సామినేని వెంకటేశ్వరరావు పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా పనులు చేయకుండా....బ్లాక్ లిస్టులో పెడతానని హెచ్చరించారు. ఇరువురు కలిసి తమాషాలు చేస్తున్నారా వారంలోపు పనులు యుద్ధ



ప్రతిపాదికను చేపట్టాలని ఆదేశించారు. రెండు నెలల్లోపు పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం భక్త రామదాసు మందిరం వద్ద రెండు కోట్లతో జరుగుతున్న ఆడిటోరియం పనులు వచ్చే నెల ఐదు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.

**24 గంటలు వైద్య సేవలు......**

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పేషెంట్ సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్కు మొత్తం 9 మంది సీనియర్ వైద్యులను నియమించినట్లు తెలిపారు. ఇకనుంచి 24 గంటల పాటు వైద్యులు, సిబ్బంది సేవలు అందించినట్లు తెలిపారు. రాత్రి సమయంలో కూడా డాక్టర్లు ఉంటారని పేర్కొన్నారు. డ్యూటీలో ఉన్న వైద్యర పేర్లను బోర్డుపై ఉంచాలని ఆదేశించారు. మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజలలో నమ్మకం కలిగించాలని సూచించారు. అనంతరం అధ్యాప కులతో సమావేశం ఏర్పాటు చేశారు. పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.

**వినతులు వెలువ**

జిల్లా కలెక్టర్ నేలకొండపల్లికి వచ్చిన సందర్భంగా వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందించారు. బౌద్ధ క్షేత్రం వద్ద అసాంఘిక కార్యకలపాలు జరుగుతున్నాయని కొమ్మూరి నరేష్ ఫిర్యాదు చేశారు. ప్రత్యేక గార్డును ఏర్పాటు చేయాలని కోరారు. నేలకొండపల్లి హాస్పిటల్ లో వైద్యాధికారి రాజేష్ ను ఇక్కడే కొనసాగించాలని బచ్చలకురి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ లు వినతి పత్రం అందించారు హాస్పిటల్ స్థలం అక్రమణ నుంచి స్వాధీనం చేసుకోవాలని పసుమర్తి శ్రీనివాస్ వినతి పత్రం అందించారు.

# నేలకొండపల్లిలో తొలి పోస్టుమార్టం ప్రారంభం

**-వైద్య విధాన పరిషత్ సూపర్డెంట్ బి.వెంకటేశ్వర్లు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఎట్టకేలకు పోస్టుమార్టమ్ ను శుక్రవారం ప్రారంభించారు. నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టమ్ చేయకపోవడంతో ఖమ్మం జిల్లా కేంద్రం కు వెళ్లాల్సి వస్తుంది. నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్ తో పాటు స్థానిక హాస్పిటల్లో పోస్టుమార్టమ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి విన్నవించారు. ఎట్టకేలకు హాస్పటల్లో ప్రత్యేకంగా పోస్టుమార్టం కోసం వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేశారు.

శుక్రవారం తొలి కేసు నమోదు అయింది. కుసుమంచి మండలంలోని నోకియా తండకు చెందిన వడ్యా బాల (70) గత నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ మృతి దేహంతో వైద్యులు వేణుమాధవ్ పోస్టుమార్టమ్ నిర్వహించారు. జిల్లా వైద్య విధాన పరిషత్ జిల్లా సూపర్డెంట్ డాక్టర్.బి. వెంకటేశ్వర్లు శుక్రవారం ఆస్పటల్ ను సందర్శించారు. పోస్టుమార్టమ్ గదిని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..... ఇకనుంచి నేలకొండపల్లిలోనే పోస్టుమార్టమ్ లు జరుగుతాయని పేర్కొన్నారు. అందుకు సిబ్బందికి శిక్షణ ఇచ్చి కేటాయించినట్లు తెలిపారు. ఆయన వెంట వైద్యాధికారులు డాక్టర్. కే.రాజేష్, డాక్టర్ ఆర్.శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రవాణా శాఖ అధికారి గౌస్ పాషాను కలిసిన ఏనుముల రుక్మిణి రాము





**కల్లూరు జనవరి19(సూర్య న్యూస్):** జిల్లా రవాణా శాఖ అధికారి ఎస్ కె గౌస్ పాషా ,మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ రావు లను ఖమ్మం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందలు తెలిపిన హ్యూమన్ రైట్ జిల్లా అధ్యక్షురాలు ఏనుముల రుక్మిణి, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుముల రాము యాదవ్.

# ఫిజిటల్ సేవల ద్వారా రైతాంగానికి లాభదాయకం

- రైతులకు శిక్షణ- అవగాహన సదస్సు..
- ఇఇఐ డైరెక్టర్ డాక్టర్ ఎం జగన్మోహన్ రెడ్డి..






అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఫిజిటల్ (డిజిటల్, భౌతికం) సేవల ద్వారా పంటలు సాగు చేస్తే రైతులకు లాభదాయకంగా పెంపొందించేందుకు మాస్ (మొబైల్ అగ్రి సపోర్ట్ సర్వీస్) సేవలు ప్రవేశపెట్టడం జరిగిందని ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ఎం జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో శుక్రవారం ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్, ఎవర్ గ్రీన్ ఎనర్జీ ఎంటర్ ప్రైసెస్ వారితో కలిసి నాబార్డ్ సాకారంతో ఫిజిటల్ సేవల ద్వారా రైతులకు లాభదాయకంగా ఉంటుందని అవగాహన- శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ అగ్రి సపోర్ట్ సర్వీస్ వ్యాను సేవలు రైతులకు ప్రదర్శించారు. పంట సాగు మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించి, భూఆవశ్యత. వాతావరణ సంబంధిత సమాచార విస్తరణ, వీడియో కాన్ఫెస్సింగ్ ద్వారా రైతులు శాస్త్రవేత్తలతో చర్చించే సదుపాయం, వ్యవసాయలో డ్రోన్ పద్ధతి వినియోగంపై అవగాహన మార్కెటింగ్, సమాచార విస్తీర్ణంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇఇఐ డైరెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఫిజిటల్ సేవలో రాష్ట్రంలో ఆరు గ్రామాలను ఎంపిక చేసామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రెండు గ్రామాల్లో అబ్బుగూడెం గ్రామం ఒకటని త్వరలోనే షెడ్యూల్ ప్రకారం గ్రామంలో 10 రోజులు రైతులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నామని, ఈ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూరం ప్రమీల, ఇఇఐ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.శిరీష, ఇఇఇఐపిల్ చైర్మన్- మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్‌రావు, వ్యవసాయశాఖ అధికారులు రామిరెడ్డి, అఫ్జల్ బేగం



చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి సందీప్ , వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్, శ్రీనివాస్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న జరిగే రథయాత్రలో జయప్రదం చేయండి

– శ్రీరామసేన సేవా వాహిని



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – అయోధ్యలో ఈనెల 22.న అత్యంత వైభవోపేతంగా నిర్వహించే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ పునఃప్రతిష్ఠా కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాల్వంచ పట్టణ పురవీధుల్లో శ్రీరామ సేన సేవా వాహిని ఆధ్వర్యంలో ఈ నెల 21న ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహించే రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం గట్టాయిగూడెం ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీ రామసేన సేవా వాహిని అధ్యక్షుడు వేణుగోపాలాచార్యులు మీడియాతో మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం పునఃనిర్మాణం ఐదు వందల సంవత్సరాల నిరీక్షణ అనంతపురం నెరవేరబోతున్న శుభ సందర్భంగా పాల్వంచలో సుమారు పదివేల మంది భక్తులతో రథయాత్రను ఆదివారం ప్రారంభిస్తున్నామని, ఈ రథయాత్ర అల్లూరి సెంటర్ నుండి ప్రారంభమై మేళతాళాలతో, మంగళ వాయిద్యాలతో, భరతనాట్యం, కోలాటాలు, శ్రీ రామ సంకీర్తనలతో పాల్వంచ పురవీధులలో కొనసాగుతూ అయ్యప్ప దేవాలయం వద్ద పూర్తవుతుందని రూట్ మ్యాప్‌ను వెల్లడించారు. రథయాత్రను విజయవంతం చేయుటకు ప్రత్యేక సేవాదళ్ టీంలో రిటైర్డ్ సీ.ఐ జారే భిక్షం, రిటైర్డ్ ఏ.యస్.ఐ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఆర్మీ సుధాకర్‌ల పర్యవేక్షణలో కొనసాగుతుందని తెలియచేసారు. రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనేందుకు వారం రోజుల నుండి పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యస్.వీఆర్‌కె.ఆచార్యులు, చలువాది ప్రకాష్, మురళీకృష్ణ, జైనుమాల్, ఆకుల ఆనంద్, పార్వతి, బ్యాంక్ చారి, దోమల ప్రవీణ్, వింజమూరు వేణుగోపాలచార్యులు, ఎస్వీఆర్కే ఆచార్యులు, ఆరుట్ల లక్ష్మణాచార్యులు, శ్వేత ప్రకాష్, సుధాకర్, చందు, మురళి, గోపాలచార్యులు, సుధాకర్, బచ్చు శ్రీను, ప్రవీణ్, ఉపేంద్ర గిరి, సంపత్‌కుమార్ ఆచార్యులు, సచిన్ అగర్వాల్, వీరయ్య, హరి, ఆంజనేయ శాస్త్రి, హరీష్ శర్మ, కోటేశ్వరరావు,: ఆకుల ఆనంద్, శివ పార్వతి శ్రీదేవి, రమణ, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హాస్టల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలి

- గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట సిఐటియు ధర్నా....
- డైరెక్టర్ నరసింహారెడ్డికి వినతిపత్రం అందజేత....



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు రావలసిన 18 నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, డైలీవేజ్ కార్మికులకు ఏడు నెలల తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ డైలీవేజ్, ఔట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శుక్రవారం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు మాట్లాడారు. ఔట్ సో ర్సింగ్ కార్మికులకు 18 నెలలు జీతాలు చెల్లించకుండా తీవ్రమైన ఇబ్బందులకు ప్రభుత్వం గురి చేస్తుందని వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. 2023 అక్టోబర్ 26వ తేదీ నుంచి ఆర్థిక శాఖ పరిధిలో పెండింగ్‌లోఉన్న ఔట్ సో ర్సింగ్ కార్మికుల వేతనాలు చెక్కును వెంటనే క్లియరెన్స్ చేయాలని, చెక్కును పాస్ చేసి వేతనాలు విడుదల చేయాలని మధు డిమాండ్ చేశారు. హాస్టల్ కార్మికుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన కార్మికుల ఆకలి బాధను ఈ ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు .ఔ ట్ సో ర్సింగ్ కార్మికులకు క్యాటరింగ్ విధానాన్ని రద్దుచేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తయిన హాస్టల్ వర్కర్లందరిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చనిపోయిన కార్మికుల స్థానంలో డైలీ వేజ్ వర్కర్ల వారసులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వేతనాలకు సరిపడినంత బడ్జెట్ కేటాయించాలని ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బకాయి వేతనాలు చెల్లించాలని తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజాభవన్ లో కార్మికులందరూ వ్యక్తిగతంగా దరఖాస్తులు సమర్పించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ముందు ధర్నా చేసి గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ వారం రోజుల్లో వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేసి ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని లేనియెడల తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ధర్నాకు గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీవేజ్, ఔట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే.బ్రహ్మచారి అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ వివిధ జిల్లాల నాయకులు లక్ష్మణ్ నాయక్, హీరాలాల్, కౌసల్య, పాయం ముత్తయ్య, తిరుపతమ్మ, నాగమణి ముసలయ్య, రాజేష్, పాపారావు, జోడేలక్ష్మి,

# మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ, ఐదుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్లో చేరిక..???



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషాతో పాటు మరో ఐదుగురు కౌన్సిలర్లు, తెలంగాణ ఉద్యమ నేత సిలువేరు సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డిని కలిశారు. అయితే ఈ విషయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందాన కర్తగా వ్యవహరించినట్లు తెలిసింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పట్టు కోల్పోవడంతో కార్యకర్తల్లో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపద్యంలో అధికార పార్టీలోకి వెళ్లాలని కొందరు తహతహలాడుతున్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర పార్టీ ల వారిని కాంగ్రెస్లో చేర్చుకోవద్దని ప్రకటించడంతో వెనక ముందాడుతున్నారు.

# పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి..

– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరనాకి నవీన్



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – మణుగూరు తాసిల్దార్ కార్యాలయంలో నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుకై మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సురేష్ శుక్రవారం దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరనాకి నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పట్టభద్రులు ఫిబ్రవరి 6 తేదీ లోపు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, పెండ్యాల రవి పాల్గొన్నారు.

# డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలోని ముస్లిం కాలని నుండి ప్రధాన రహదారి డ్రైనేజికి అనుసంధానంగా ఎంపీపీ నిదులతో దాదాపు రూ.4 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజి నిర్మాణ పనులను ఎంపీపీ ముత్తినేని సుజాత కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కె ఖదీర్, ఏఈ చక్రదరాచారి, కాంగ్రెస్ మండల నాయకులు వలబోజు మురళీకృష్ణ, చుంచు ప్రవీణ్, ఎండీ.షఫీ, ఎండీ.రఫీ, ఎస్కె.అన్వారి, తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ కోసం పనిచేసా అవకాశం ఇవ్వండి

**- కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్‌ని కలిసిన నాగా సీతారాములు**



**సుజాతనగర్, సూర్య (మేజర్‌న్యూస్)** - సామాన్య కార్యకర్తలకు, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది. ఇదే క్రమంలో గత 35 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ కోసం తన తాత, తండ్రి తర్వాత తాను పనిచేస్తున్నామని వాటిని పరిగణలోకి తీసుకుని తనకు అవకాశం ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షిని కలిసి తన బయోడేటా అందించారు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు. విద్యావేత్తగా, రాజకీయ నాయకుడిగా నియోజకవర్గంలో పేరున్న తాను 2018 కొత్తగూడెం నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ అవకాశం వచినప్పటికి రాజకీయ సమీకరణల వల్ల టికెట్ దక్కలేదని అయినప్పటికీ కాంగ్రెస్ టికెట్ పై గెలిచిన ఎమ్మెల్యే టీఆర్ఎస్ కండువా కప్పుకున్న తర్వాత పార్టీ కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడి పెద్దన్న పాత్ర పోషించానన్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడంతో పాటు కరోనా కాలంలో తన ట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని ఆమెకు వివరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీతో పాటుగా, పలు ప్రయివేట్ సంస్థలు నిర్వహించిన సర్వేలలో కూడ బీసీ అభ్యర్థిగా తనకు ప్రాధ్యానం ఉన్నట్టు తెలిసిందన్నారు. కానీ జాతీయ స్థాయి పొత్తుల్లో భాగంగా కొత్తగూడెం సీటును సిపిఐ కు కేటాయించి తమకు త్వరలో సముచిత గౌరవం ఇస్తామని అధిష్టానం తెలిపిందని, పార్టీ మాటకు విలువ ఇచ్చి పొత్తు ధర్మం పాటించి కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగా శ్రమించామని ఆయనకు వచ్చిన మెజారిటీయే దానికి నిదర్శనమన్నారు. సీతారాములు పార్టీ కోసం కష్టపడ్డ తీరును అభినందించిన తెలంగాణ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి రాబోయే రోజుల్లో ఖచ్చితంగా మంచి స్థానం కల్పిస్తామన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు

**-వెల్లడించిన ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్.**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఈనెల 23 వ తేదీ నుంచి భద్రాచలం ఐటిడిఏ కార్యాలయము నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు..ఈ జాబ్ మేళాలో ఇక్షనా హెూమ్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఏ ఎన్ ఎం -జిఎన్ ఎం -బీఎస్సీ నర్సింగ్ విద్యార్హతలు కలిగిన విద్యార్థులకు ఈ క్షనా హెూం హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఓ పి డి ఎస్ ఎస్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీలో, సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలకు, గిరిజన నిరుద్యోగ యువతకు వివిధ శిక్షణ సంస్థల ద్వారా వెబ్ మొబైల్ అప్లికేషన్స్ ,బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, సీసీటీవీ టెక్నీషియన్, మరియు టూవీలర్ మెకానిక్ శిక్షణ ఉచిత భోజన వసతితో పాటు రెండు నెలలు శిక్షణ ఇప్పించి, ఉద్యోగ/స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు .సక్యూరిటీ గార్డులు పోస్టులు 15 ,అభ్యర్థుల వయసు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపువయస్సు కలిగి ఉండాలి.. ఎత్తు 5.6 అడుగులు 6ఇన్ చీలు ఉండి పదవ తరగతి ఆ పైన ఏదైనా కోర్సు చదివి ఉండాలని, నెలకు 12,400 రూపాయలు వేతనం ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కలదని, అభ్యర్థులు పాల్వంచలో పనిచేయవలసి ఉంటుందని, ఈ క్షనా హెూమ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నందు,కేర్ టేకర్స్ గా 50 పోస్టులు కలవని, వయసు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు లోపు ఉండాలని,పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ ఏబుల్ టు హ్యాండిల్ పేషంట్ మరియు ఎబుల్ టూర్ లెర్న్, అభ్యర్థి బరువు 40 కేజీలు ఉండాలని, నెలకు వేతనం రూపాయలు 13 వేల నుండి 20,000 వరకు ఉంటుందని ,అలాగే అదే కంపెనీలో నర్స్ పోస్టులు 20 కలవని, వయస్సు 18 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలలోపు ఉండాలని, అభ్యర్థులు ఏఎన్ఎం/జి ఎన్ ఎం కోర్సుతోపాటు క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ/వార్డ్ లలో పనిచేసిన అనుభవం ఉండాలని, నెలసరి వేతనం 18 వేల నుండి 35 వేల రూపాయల వరకు ఉంటుందని, అభ్యర్థులు హైదరాబాదులో పని చేయవలసి ఉంటుంది అని ఆయన అన్నారు. అలాగే వెబ్ మొబైల్ అప్లికేషన్ పోస్ట్ కొరకు ఆడవారికి మాత్రమే ఇంటర్ లేదా ఆపై చదువు ఉండాలని, అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలు ఉండాలని వీరు వై టి సి భద్రాచలంలో పనిచేయాలని, బ్యూటీషియన్ పోస్ట్ కొరకు ఆడవారు మాత్రమే, వయసు 18 నుండి 30 సంవత్సరాలు ఉండాలని, పదవ తరగతి లేదా ఆపై చదువు ఉండి ఐ టి సి ప్రథమ్ భద్రాచలం లో పనిచేయాలని, అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ పోస్ట్ కొరకు అభ్యర్థుల వయసు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు ఉండాలని, ఆడవారు ,మగవారు అప్లై చేసుకోవచ్చు అని, పదవ తరగతి ఆపైన చదివి ఉండాలని, వీరు ఐ టి సి ప్రథం బూర్గంపాడు లో పని చేయాలని, సీసీటీవీ టెక్నీషియన్ పోస్టులు కొరకు మగవారు అప్లై చేసుకోవచ్చు అని ,వయసు 18 నుండి 35 సంవత్సరాలు ఉండాలని, పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయినవారు అప్లై చేసుకోవచ్చని, వీరు ఆర్ఎస్ ఈ టి ఐ ఖమ్మం నందు పనిచేయాలని ఆయన అన్నారు. ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 23 నాడు ఉదయం 9 గంటలకు భద్రాచలం లోని ఐటిడిఏ ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు కౌన్సిలింగ్ హాజరుకావాలని , ఇతర వివరముల కొరకు 8143840906,-6302608905 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన వెల్లడించారు.

## రామాలయంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కౌన్సిలర్ వత్తి స్వప్న

**- 22న అయోధ్యలో జరిగే రామ జన్మభూమి ప్రాణ ప్రతిష్ట వీక్షణకు అన్ని సిద్ధం**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-జనవరి 22న అయోధ్య లో నిర్వహించనున్న శ్రీరామ జన్మభూమి ప్రాణ ప్రతిష్ట సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక 19 అవార్డు లోని శ్రీరామ మందిరంలో అవార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న స్వయంగా పారిశుద్య కార్యక్రమాలను నిర్వహించారు. వార్డులోని భక్తుల కోసం మున్సిపాలిటీ సిబ్బందితో పాటు తాను కూడా చీపురు పట్టి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆరోజున భక్తులందరూ ఉదయం ఒంటిగంటకు స్థానిక 19వ వార్డులోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా గల శ్రీరామ మందిరానికి వచ్చి పూజలు నిర్వహించాలని ఆమె కోరారు. అదేవిధంగా భక్తులందరూ సమూహంగా భజనలు, కీర్తనలు నిర్వహిస్తూ స్వామి వారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా వీక్షించవచ్చునని ఆమె పేర్కొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె చెప్పారు.

## జిల్లా అధ్యక్షుడిని కలిసిన మండల అధ్యక్షులు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏఐసీసీ సభ్యులు పిసిసి ఉపాధ్యక్షులు పోదెం వీరయ్యను శుక్రవారం అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ భద్రాచలం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆయన వెంట ములకలపల్లి మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు, అశ్వరావుపేట మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, చంద్రుగొండ మండల అధ్యక్షులు దారం గోవిందరెడ్డి, నాయకులు ఇనుగంటి ప్రసాద్, వేముల కోటేశ్వరరావు, ఇనుపనూరి జమలయ్య, కల్లోజు నర్సింహ, అజీజ్, బండారు మహేష్, సతీష్, బూసి పాండు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన డాక్టర్ వెంకట్‌బల్మూర్



**- బల్మూర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆరీఫ్‌పాషా**

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) - ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకట్ బల్మూర్‌ని ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఆరిఫ్‌పాషా మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ యువతకు అవకాశం కల్పించిన రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసారు. రాబోయే ఎన్నికల్లో కూడా ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మణుగూరు మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పోడుతురి ఈశ్వర్ నందు, ఉప అధ్యక్షులు వేపురి తరుణ్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న తెలంగాణ జన సమితి రాష్ట్ర సదస్సు

**- పోస్టర్‌ని ఆవిష్కరించిన టిజెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల**

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో మొండికుంటలో రాష్ట్ర విభజన హామీల అమలు కేంద్ర ప్రభుత్వ వివక్షతపై ఈ నెల 21న హైదరాబాదులోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్లో రాష్ట్ర సదస్సు పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను నెరవేర్చడంలో జాప్యం చేయడం ఆనాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం విభజన హామీలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించ లేకపోవడం వలన రాష్ట్రంలో నీటి వనరులు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఇంతవరకు అమలు జరగలేద న్నారు. కేవలం ఆనాడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నిర్లక్ష్య వైఖరి కారణమని కేంద్రంలో ఉన్న బిజెపి విభజన హామీలపైన ఏమాత్రం శ్రద్ధ చూపకపోవడం రాష్ట్ర పాలకుల నిర్లక్ష్య వైఖరి వలన విభజన చట్టాలు అమలు కాలేద న్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటాను తేల్చాలని, ఉద్యోగుల విభజనను పూర్తి చేసి తెలంగాణ ఉద్యోగులను వెనక్కి పంపాలని, పెండింగ్‌లో ఉన్న రాష్ట్రస్థాయి సంస్థలను ఆస్తులను విభజించాలని, రాష్ట్రంలో ఆర్టికల్ యూనివర్సిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21న జరిగే రాష్ట్ర స్థాయి సదస్సులో విద్యార్థులు నిరుద్యోగులు మేధావులు ఉద్యమకారులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి తిప్పాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్‌గ్రౌండ్ అనగానే రజాక్ యాదికి రావాలే

**– కొత్తగూడెం ఏరియాలో నూతనంగా ఏర్పాటు**
**– జయశంకర్‌గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న క్రీడల పోటీలు**





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఆధునీకరించిన జయశంకర్‌గ్రౌండ్ పేరు వినగానే ఐఎన్‌టియుసి నేత ఎండి.రజాక్ పేరు యాదికి వచ్చే విధంగా గ్రౌండ్‌ను సుందరీకరణ చేయించారు. ఇప్పటి వరకు కొత్తగూడెం ఏరియాకు చెందిన కార్మికులచే నిర్వహించబడుచున్న క్రీడల పోటీలను కార్పోరేట్ ఏరియాలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండు ఏరియాల్లో ఒకే దఫా క్రీడల పోటీలు నిర్వహించడం ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో ప్రముఖ కార్మిక నాయకులు ఎండి.రజాక్ చొరవతో ఏరియాలోని జయశంకర్‌గ్రౌండ్‌ను ఆధునీకరించారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ ఏరియా డివైడ్ అయిన తర్వాత కొత్తగూడెం ఏరియాకి సంబంధించి డబ్ల్యూపీఎస్ అండ్ జిఏ ఆటల పోటీలను నిర్వహించాలంటే కార్పొరేట్ ఏరియాలో ఉన్నటువంటి ప్రకాశం స్టేడియం, సిఆర్‌క్లబ్‌ను యుటిలైజ్ చేయాల్సిన అవసరం ఉండేది. 2017లో యూనియన్ ఎలక్షన్స్ అయిన తర్వాత వైస్ ప్రెసిడెంట్ గా ఎండి.రజాక్ బాధ్యతలు తీసుకున్న తర్వాత, కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు సంబంధించి ఏ ఆటల పోటీలు అయినా సరే, రుద్రంపూర్ ప్రగతివనం గ్రౌండ్లో కానీ, జయశంకర్ గ్రౌండ్లో గాని, రామవరం సాధన గ్రౌండ్లో కానీ నిర్వహించే విధంగా జిఎంను రజాక్ ఒప్పించడం జరిగింది. జిఎంలు రమణమూర్తి, నరసింహారావు, జక్కం రమేష్, సేలంరాజు, యూనియన్ నాయకుడు రజాక్ కు సహకరించడం ములాన జీకే ఓసిపి అధికారుల నుంచి లోడర్స్ గ్రేడర్స్ డోజర్ లు, ఏరియా వర్క్ షాప్ కు సంబంధించి ఎలక్ట్రికల్, ఫ్యాబ్రికేషన్, లైటింగ్ టవర్స్ ,మెయింటెనెన్స్, సివిల్ డిపార్ట్మెంట్కు సంబంధించి చుట్టు ప్రహరీ నిర్మాణం, డిఎల్ఆర్ మాన్ పవర్, లైటింగ్ టవర్స్ సంబంధించిన ఎర్త్ వర్క్, క్లీనింగ్, వికే ఓసిపి ఎన్విరాన్మెంట్ కింద ఇంకుడు గుంతలు, ఆర్ సిహెచ్ పికి సంబంధించి వాటర్ ట్యాంకర్, లోడర్, సర్వే డిపార్ట్మెంట్ తో గ్రౌండ్ పరిధి, మార్కింగ్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో గ్రౌండ్లో గ్రాస్ పెంచే విధంగా మాట్లాడటం జరిగింది. డిపార్ట్మెంట్ అన్నిటిని కో ఇన్వైడ్ చేస్తూ, ప్రతి పని కూడా రిప్రజెంటేషన్ ఇస్తూ, దాంతోపాటు ఆర్మీ క్యాంపును కూడా కొత్తగూడం ఏరియా తీసుకురావడానికి డైరెక్టర్స్ కి విన్నపం చేస్తూ, ఆర్మీ క్యాంప్ కొత్తగూడెం జయశంకర్ గ్రౌండ్లో ఏర్పాటు చేసే విధంగా, మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్ కి, ప్రస్తుత డైరెక్టర్ అండ్ సీ అండ్ ఎండి బలరాం నాయక్ కి, డైరెక్టర్లు సత్యనారాయణరావుకి, ఎన్.వి.కే.శ్రీనివాస్ కి, వెంకటేశ్వరరెడ్డికి, జీఎం సాలెం రాజుకి, అధికారుల సహకారాలతో, డబ్ల్యూపీఎస్ అండ్ జిఏ కోఆర్డినేటర్స్ 2017 నుండి 2023 వరకు ఉన్న అందరు కూడా గ్గ్రౌండ్ పనులలో నిమగ్నమయ్యే విధంగా రజాక్ చొరవ తీసుకోవడం జరిగింది. క్రికెట్ నెట్ అండ్ పిచ్ లకు సంబంధించి పనులను జీఎం ఆదేశాలతో, పాలడుగు శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ చూపెట్టడం జరిగింది. రజాక్, ప్రతి అంశంని జీఎంకి ఇన్ఫర్మేషన్ ఇస్తూ, జీయంని సంబంధిత అధికారితో మాట్లాడే విధంగా చూడడం, ఆ పని యొక్క ప్రోగ్రెస్ త్వరగా అయ్యే విధంగా చూడడం, జీయంని పని జరుగుతున్న ప్రదేశాల దగ్గరికి తీసుకెళ్లడం జరిగింది. రుద్రంపూర్ గ్రామంలో పుట్టినందుకు ఈ ప్రాంతం నుంచి ఎదిగినందుకు, రజాక్ కలను సింగరేణి కలగా భావిస్తూ యాజమాన్య సూచన సలహాలతో సంప్రదిస్తూ, ఈ గ్రౌండ్ కు సంబంధించిన ప్రతి అంశంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, సిమెంట్ రోడ్డు వేయించడ%శీ%, గ్రౌండ్ అంటే ఇది రా అనే విధంగా, చుట్టుకొండలు కనిపిస్తుంటే, గ్రౌండ్ చుట్టూ 56 వేప చెట్లు, ఎదురుగా గుట్టపై 25 అడుగుల జాతీయ జెండా ను ఆగస్టు 9, 2021 న ఏర్పాటు చేయడం జరిగింది. 11 ఏరియాలలో ఫ్లడ్ లెట్స్ తో మొదటిసారి క్రికెట్ పోటీలను కొత్తగూడెం ఏరియా లో ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ గ్రౌండ్ ద్వారా ఎంతోమంది ఉద్యోగాలు పొందారని,వాకర్ ఆరోగ్య పరిరక్షణ తోపాటు, సింగరేణి పరిరక్షణ కూడా జరుగుతుంది. ఉద్యోగి ఆరోగ్యం ఉంటేనే సింగరేణి ఆరోగ్యం అభివృద్ధి చెందినట్లు భావిస్తూ అధికారులు ,ఉద్యోగులు, పుర ప్రముఖులు గ్రామ ప్రజలందరూ, రజాక్ ను అభినందిస్తున్నారు. రజాక్ ను గ్రౌండ్ విషయమై వివరణ కోరగా ఇంకా గ్రౌండ్ కి చేయాల్సినవి, వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్, గ్రౌండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ వచ్చింది కానీ, వాటర్ పోవడానికి పైప్ లైన్ గాని, చుట్టూత చుట్టూ కాలువలుగా విభజిస్తూ గ్రౌండ్ నుంచి వాటర్ బయటికి పోయే విధంగా ఏర్పాటు చేయాలి. క్రికెట్ గ్రౌండ్ మేర గ్రాస్, గ్రౌండ్ లెవెలింగ్, మిగతా క్రీడలకు సంబంధించింది ఎక్విప్మెంట్ , 400 ట్రాక్ , స్టేజ్, గ్యాలరీస్, వాటర్ ఫెసిలిటీ, వాష్ రూమ్స్, ఓపెన్ జిమ్, వెహికల్ పార్కింగ్ కోసం గ్రౌండ్ పక్కన క్లీనింగ్, గ్రౌండ్ అట్మాస్పియర్ వచ్చే విధంగా వాల్ పెయింటింగ్ ఏర్పాటు చేయాలి కోరుతూ ఈ గ్రౌండ్ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి రజాక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్వాడీ సేవలు అభినందనీయం -ఎమ్మెల్యే కూనంనేని





కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )– అంగన్వాడీ సిబ్బంది చిన్నారుల ఆలనా, పాలనాలో సేవలు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మహిళా శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిని అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా ప్రభుత్వం మార్చినందున ఉత్తర్వులు ప్రతులు అందచేయు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ సిబ్బంది సేవలను అభినందించారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని భాద్యతలను అంగన్వాడీ సిబ్బంది ఎంతో నేర్పుతో, ఓపిగా చేస్తుంటారని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే చాలా బాధ్యతాయుత పోస్టుల్లో ఉన్నారని చెప్పారు. 3 నెలల నుండి 6 సంవత్సరాలున్న వయస్సున్న చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంటారని, బాల్యం నుండే సంస్కారం నేర్పే బాద్యతలు అంగన్వాడీ సిబ్బంది తీసుకున్నారని చెప్పారు. ఎంతో ఓర్పుతో చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో ఆహారాన్ని అందిస్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర పోషిస్తున్నారని అన్ని బాధ్యతలు మీపై ఉన్నాయని చెప్పారు. గర్భిణిల స్థాయి నుండి బాలితంల వరకు మీ సేవలు ఎంతో విలువైనవని చెప్పారు.మీరు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుపడుతుందని చెప్పారు. చిన్నారులను బావి, భారతపౌరులుగా తీర్చిదిద్దే గురుతర భాద్యత మీపై ఉందని, సంఘటితంగా మనందరం ముందుకుపోవాలని చెప్పారు. వేతన పెంపుదల కోసం ఎన్నో పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. మిని నుండి ప్రధాన అంగన్వాడి కేంద్రాలుగా ఏర్పాటు కావడం వల్ల టీచర్లుకు సహాయకులు సైతం ఉంటారని చెప్పారు. ఆడపిల్లలు సరస్వతి, మహాలక్ష్మి, గృహాలక్ష్మి తదితర దేవతామూర్తులని, మహిళ సంతోషంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుందని చెప్పారు.భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గర్భిణి నుండి ప్రసవం వరకు అంగన్వాడీ సిబ్బంది సేవలు అభినందనీయమని చెప్పారు. జిల్లాలోని 626 మిని అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడి కేంద్రాలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలు ద్వారా ప్రీ స్కూల్,పౌష్టికాహారం అందించడం జరుగుతుందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు ద్వారా గర్భిణిలు, బాలింతలకు అలాగే చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తు ఆరోగ్యవంతమైన సమ సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో తాను వైద్యునిగా పనిచేసిన అనుభవం ఉందని, అట్టి ప్రాంతాల్లో ప్రజలు రక్తహీనతతో భాదపడుతుంటారని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలు ద్వారా పోషకాహారం అందిస్తుండటంతో ఆరోగ్యం మెరుగుపడినట్లు చెప్పారు. మాతా శిశు మరణాల నియంత్రణలో అంగన్వాడీ సిబ్బంది సేవలు ఎంతో అభినందనీయమని చెప్పారు. గర్భిణి నుండే మహిళల ఆరోగ్య పరిరక్షణకు, రక్తహీనత నిర్మూనకు ఎనలేని సేవలు అందిస్తున్నారని చె ప్పారు. మిని అంగన్వాడీలను అప్గ్రేడ్ చేయడం వల్ల సిబ్బందికి వేతనాలు కూడా పెరుగుతాయని, మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు అభినందించారు. మారు మూల గ్రామాలున్న మన జిల్లా ప్రజలకు అంగన్వాడీ సిబ్బంది సేవలు చాలా అవసరమని, మరింత ఉత్సాహంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం మిని అంగన్వాడీ కేంద్రాలు ప్రధాన కేంద్రాలుగా ఏర్పాటు చేసిన ఉత్తర్వుల ప్రతులను అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డాక్టర్ రాంబాబు, మహిళా సంక్షేమ అధికారి వేల్పుల విజేత,అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# 21 ,22 తేదీలలో ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలు

**–కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**





కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )– రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఐ డి ఓ సి సమావేశ మందిరంలో మాట్లాడుతూ ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు,సవరణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఫిబ్రవరి 8, 2024 వరకు నిర్వహించనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం–2024ను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని, 18 సం.లు వయస్సుకు జనవరి 1, 2024ను అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని తెలిపారు.ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక కార్యక్రమంలో నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలో బాగంగా జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలని చెప్పారు. దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు సమయపాలన పాటించాలని, నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, డాక్టర్ రాంబాబు, శిరీష, మంగిలాల్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు జరిమానా





**ఖమ్మం సూర్య ప్రతినిధి**

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మోటారు వాహనాల చట్టం నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న 60 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపి సారంగపాణి తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని పలు కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో లైసెన్సు,నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలు సీజ్ చేసి జరిమానా విధిస్తున్నామని , ఆనంతరం కౌన్సిలింగ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ తీసుకొని వచ్చిన వారికి వాహనాలను తిరిగి అప్పగిస్తున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు ముందు, వెనుక నంబర్ ప్లేట్ కలిగి ఉండాలన్నారు. ఇకపై తరచూ తనిఖీలు నిర్వహిస్తామని నంబర్ ప్లేట్, వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. స్టైల్, వెరైటీ, ఫ్యాషన్ పేర్లతో తమ బైక్‌లకు కంపెనీ ఇచ్చిన సైలెన్సర్లను మార్చి న్యూసెన్స్ క్రియేట్ చేసే వారిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా ఇటీవల సైలెన్సర్స్ విక్రయించే షాపులు,సైలెన్సర్స్ బిగించే మెకెనిక్ షాపుల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దాలు వల్ల తోటి వాహనదారులు, స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొన్ని సయయాల్లో కంట్రోల్ తప్పి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితులను కల్పించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ఆశోక్ , ఎస్సై రవి పాల్గొన్నారు.

# వైభవం కోల్పోతున్న 'బోనకల్ శివాలయం'



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** నాడు ఎంతో ప్రాచుర్యాన్ని పొందిన బోనకల్ శివాలయం నేడు ఆదరణకు నోచుకోవడం లేదు. అన్ని వున్నా కాలానుగుణంగా వచ్చిన మార్పులతో దేవాలయంలో కొలువుదీరిన శంభులింగేశ్వరునికి సైతం కష్టాలు తప్పడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు దశాబ్దాల క్రితం బోనకల్ లో చిన్న పురాతన శివాలయం ఉండేది. ఆ స్థలంలో గ్రామానికి చెందిన కొండపల్లి సీతారామయ్య అనే శివ భక్తుడు 1900 సంవత్సరంలో శివాలయాన్ని నిర్మించాడు. ఆలయ నిర్వహణకు గానూ తనకు చెందిన 36 ఎకరాల భూమిని దానంగా స్వామి వారి పేరు మీదుగా రాశారు. అప్పట్లో స్వామి వారి కళ్యాణం, పలు ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. భక్తుల కోర్కెలను తీర్చే కొంగుబంగారంగా ఇక్కడి శివయ్యను కొలుస్తుంటారు. అంతటి మహిమగల శివునికి కష్టాలు మొదలయ్యాయి. నాటి దేవాలయం పేరుమీదుగా ఉన్న 18 ఎకరాల భూమిని నాటి అధికారులు ప్రభుత్వ భవనాలకు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో దేవాదాయ భూముల్లో ప్రభుత్వ భవనాలు కొలువుతీరాయి. మరో 5 ఎకరాల భూమిని ఎన్నెస్పీ కాలువ కింద పోవడంతో ప్రస్తుతం దేవుడి కింద 13 ఎకరాల భూ విస్తీర్ణం మాత్రమే ఉంది. ఈ భూమి మీద దేవాదాయానికి సరైన ఆదాయం రాకపోవడంతో ప్రతి నెల పూజారికి ఇచ్చే వేతనం, దూపదీప నైవేద్యాల ఖర్చుల భారం పెరిగి దేవాదాయ నిర్వహణ కష్టతరమవుతోంది. దేవాలయంలో ఉన్న విద్యుత్ మీటర్ పై దాదాపు రూ. 23,000 ల బిల్లు బకాయి ఉండడంతో విద్యుత్ బిల్లు చెల్లించే పరిస్థితి లేకుండా ఉంది. విద్యుత్ అధికారులు కరెంట్ కట్ చేయడంతో రాత్రి వేళల్లో పూజా కార్యక్రమాల నిర్వహణ కష్టతరమవుతోంది. 3 నెలలుగా పూజారికి వేతనం ఇవ్వకపోవడంతో తాను కూడా పనిచేసే పరిస్థితి లేదన్నాడు. దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువస్తే పూజారికి వేతనం అందుతుందని, దేవాలయానికి పూర్వ వైభవం చేకూరే అవకాశం ఉందని గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. గతంలో దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలని అనుకున్న నిబంధనల సాకుతో అధికారులు చెక్ పెట్టారని పలువురు వాపోతున్నారు. దేవాలయం కింద ఉన్న భూమికి సరైన ఆదాయ వనరులు లేకపోవడంతో శివయ్యకు అన్ని వున్నా ఏమీ లేనివాడిగా మిగిలాడాని ఈ ప్రభుత్వంలో నైనా తగు ఆదరణ కల్పించేలా చూడాలని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు.

# రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు

**బాదావత్ శంకర్ నాయక్.**
**(వైరా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్)**





వైరాసూర్యమేజర్ న్యూస్:–వైరా నియోజకవర్గ కేంద్రంలో బాలికోన్నత పాఠశాల నందు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థినీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. రోడ్లు దాటేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్ గూర్చి వివరించారు. రోడ్లపై గల జీబ్రా లైన్స్ గురించి, సిగ్నల్స్ గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈనెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు నడిపేవారు అతివేగాన్ని నిరోధించి జాగ్రత్తలు పాటించాలని కోరారు. వాహనం నడిపే ప్రతి వాహనదారుడు లైసెన్సు కలిగి ఉండాలని హెల్మెట్స్, సీట్ బెల్ట్ ధరించాలని వాహనాలను ప్రమాదాలు జరిగినప్పుడు అవి కాపాడతాయని వివరించారు. ప్రమాదాలు వెంటనే 100 డయల్ కు ఫోన్ చేసి గాయపడ్డ వారిని వెంటనే అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించాలని కోరారు. అనంతరం రోడ్డు భద్రతవారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ లో యస్.బి.ఐ.టి ఉత్తమ ఫలితాలు



ఖమ్మం సూర్యప్రతినిధి ఇటీవల విడుదలైన పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 10 మంది విద్యార్థులు 10 / 10 మార్కులు సాధించి తమ సత్తా చాటారు. వీరిలో ఈ.ఈ.ఈ., సి.యస్.సి. బ్రాంచ్ కు చెందిన గుండోజు ఉజ్వల, షేక్ ఓస్మా, పల్లపు తేజశ్రీ, పెద్ది ఉమేష్ చంద్ర, షేక్ సోఫియా మహేక్, దారా సంజయ్ చరణ్, షేక్ సుఫియా పర్వేజ్, సయ్యద్ షాహిద్, రాళ్ళబండి యతీశ్వర్ రాజు, చింతిరాల నికిల్ సాయిరామ్ తదితరులు ఉన్నారు. అదే విధంగా 9 / 10 మార్కులకు పైగా 10 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. కాగా యూనివర్శిటి స్థాయిలో జిల్లా నుండి ఉత్తమ ఫలితాలు సాధించిన తమ విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించడం గర్వకారణం అన్నారు. దీనికి అద్యాపకుల బోదనతో పాటు పలు అంశాలలో యాజమాన్యం అందించే శిక్షణలే కారణం అని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులు వృద్ధిలోకి వచ్చేందుకు ఇటీవలనే తాము ఇన్ఫోసిస్, ఐసిటి అకాడమీ వంటి బహుళజాతి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. దీని వల్ల విద్యార్థులు పలు అంశాలను అవగాహన చేసుకుని వృద్ధిలోకి రావచ్చని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం జిల్లాకే గర్వకారణం అన్నారు. భవిష్యత్తులోను ఇదే ఒరవడిని కొన సాగించేందుకు తమ అధ్యాపక బృందం సంసిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, జె. రవీంద్రబాబు, యన్. శ్రీనివాసరావు, జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసిన సప్తపది లైన్స్ క్లబ్




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.. వియ్యం బంజర సప్తపది లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలను వితరణగా అందించారు. పెనుబల్లి మండలంలోని కొత్త కారాయి గూడెం గ్రామానికి చెందిన సప్తపది లైన్స్ క్లబ్ సభ్యులు దేశం శ్రీనివాసరావు తల్లి అయిన దేశిన్ని నాగేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు సప్తపది లయన్ క్లబ్ ఆఫ్ వివిం బంజర సభ్యులు దేశిన్ని శ్రీనివాసరావు రూ.18 వేలు విలువ కరిన 6 సిమెంటు బెంచ్ లను కొంత కారాయి గూడెం తండాలో ఏర్పాటు చేశారు. సప్తపది లైన్స్ క్లబ్ నిర్వాహకులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైర్ పర్సన్ ఎస్.కె అబ్దుల్ సలాం, క్లబ్ అధ్యక్షులు పొట్రూ వెంకటేశ్వరరావు, శంకర్ సత్యనారాయణ, పొన్నగంటి వినాయక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి19 రఘునాథపాలెం మండలం కోయచలక ఎస్సీ కాలనీ నుండి పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యాలు వీరికి రేగుచలక మాజీ సర్పంచ్ ఎండపల్లి సత్యం, కోయచలక ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, చెరుకూరి ముత్తయ్య, మాదంశెట్టి హనుమంతరావు, అమరం అప్పారావు, మాదంశెట్టి సీతారాములు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మదుపు రామాచారి, తోట పుల్లయ్య, మాదాసు వెంకటేశ్వర్లు, బలుసు పాటి యేసయ్య, శేషయ్య, రాము, మేడి అయోధ్య, నకిరేకంటి రాము, బెల్లంకొండ విశ్వనాథం, బలుసుపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# ఆధార్ కేవైసీ అప్డేట్ కేంద్రాన్ని పెంచాలి

**-బాల్యంలో తీసుకున్న ఆధార్ కార్డులకి తెల్ల రేషన్ కార్డులో కేవైసీ కాక ఇబ్బందులు**

**-తెల్ల రేషన్ కార్డుల కేవైసీ తేదీలు పొడిగించాలి**

**-పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ డిమాండ్**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )– శుక్రవారం: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆధార్ కార్డులు, తెల్ల రేషన్ కార్డుల కేవైసీ అప్డేట్స్ కేంద్రాలు సరిపడా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఆధార్ అప్డేట్ కేవైసీ కేంద్రాలను పెంచాలని అలాగే తెల్ల రేషన్ కార్డుల కేవైసీ తేదీలను పొడిగించాలని 10వ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆధార్ అప్డేట్ కేంద్రాలు తక్కువగా ఉండటం వల్ల ప్రజలు సరైన టైంలో అప్డేట్ చేయించుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోస్ట్ ఆఫీస్ మరియు కొన్ని బ్యాంకులలో రోజుకు 30 మందికి మాత్రమే టోకెన్లు ఇవ్వడం వల్ల ప్రజలందరికీ అవకాశం రావట్లేదని తక్షణమే ఆధార్ కేవైసీ అప్డేట్ కేంద్రాలను పెంచి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎప్పుడో చిన్నప్పుడు బాల్యంలో దిగిన ఆధార్ కార్డుల లింకు తెల్ల రేషన్ కార్డులో వారి వేలి ముద్రలు, కంటి పరీక్షలు పడక రేషన్ కేవైసీలు కూడా పిల్లలవి నిలిచిపోయాయని వారు అప్డేట్ చేసుకునేందుకు కూడా ఆధార్ కేంద్రాలు సరిపోవటం లేదని అలాగే ఈ నెలాఖరు వరకే తెల్ల రేషన్ కార్డుల కేవైసీ తేదీలు మూస్తున్నాయని ప్రచారం జరుగుతుందని, దీనిపై ప్రభుత్వ అధికారులు సరైన వివరణ ఇచ్చి రేషన్ కార్డుల కేవైసీ చివరి తేదీలను పెంచాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే కోరం ను ఘనంగా సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు



**– ఉద్యమకారులను ఆదుకోవాలని వినతిపత్రం**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యను తెలంగాణ ఉద్యమకారులు శుక్రవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవరావు నాయకత్వంలో నిర్వహించగా తెలంగాణ ఉద్యమకారులు అజ్మీర్ బావ్ సింగ్ నాయక్ , ఆదూరి రవి మాదిగ, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఉద్యమకారుల కోసం, మేనిఫెస్టో రూపొందపరచిన సంక్షేమ పథకాలనుబి తెలంగాణ ఉద్యమకారులకు ఎటువంటి షరతులు లేకుండా, ప్రతి తెలంగాణ ఉద్యమకారులకి సంక్షేమ పథకాలన్నీ యు కేటాయించే విధంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవరావు నాయకత్వంలో, తెలంగాణ ఉద్యమకారులు అజ్మీర భావ్ సింగ్ నాయక్, ఆదూరి రవి మాదిగల ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతి పత్రాము అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పందించి ఉద్యమకారులందరికీ న్యాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు దళితరత్న మేకల శ్యాం మాదిగ, పరిదల నవీన్, ఎర్రబెల్లి కృష్ణయ్య, గోనెల సిద్దయ్య, బానోత్ జగదీష్, ఎస్కే ఖాజా, ముత్యాల శ్రీనివాస్. కాసాని హరిప్రసాద్ యాదవ్, ములుగునూరి రమేష్ గౌడ్, దండ రామచందర్, గుమ్మడి విద్యాసాగర్, వేమూరి సుజాత, కుక్కల అరుణ, జలపెల్లి పుల్లయ్య, ఎస్.కె జాఫర్, జావేద్, మబ్బు శ్రీమన్నారాయణ, మేకల రమేష్, వెనగంటి రమణ , దాసరి సంతోష్ ,చింతలచెరువు మురళి, బొమ్మ సతీష్ కుమార్, పోతిరెడ్డి సారంగపాణి, తెలుగు సుమంత్, తిరుక్కోవాల్ గురు బ్రహ్మ, దేవి శెట్టి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికై దశల వారి పోరాటాలు



**– నూతన అధ్యక్షునిగా బుర్ర తిరుపతి ఎన్నిక**

**– ఇన్ ఛార్జిగా ముష్కె సమ్మయ్య, రీజియన్ కార్యదర్శిగా యర్రగాని**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల,హై పవర్ కమిటీ వేతనాలు, 18 రోజుల సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందంలోని పెండింగ్ అంశాల అమలకై గుర్తింపు సంఘం సహకారంతో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్–ఏఐటియుసి ఆధ్వర్యంలో దశల వారి పోరాటానికి కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని ఏఐటియుసి నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం గోదావరిఖనిలో భాస్కరరావు భవన్లో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య గారు, జనరల్ సెక్రెటరీ కె రాజ్ కుమార్, అడిషనల్ నల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సమావేశం నిర్ణయాలను యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్కె అక్బర్ అలీ మీడియాకు తెలియజేస్తూ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో గుర్తింపు సంఘం సహకారంతో సింగరేణిలో పెండింగ్ లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం ఏఐటియుసి పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న పారిశ్రామిక సమ్మెలో భాగంగా సింగరేణిలో కూడా మిగిలిన సంఘాలను కలుపుకొని పోరాటానికి ప్రణాళిక రూపొందించుకోవాలని, అలాగే భవిష్యత్తులో సింగరేణి యాజమాన్యంతో జరిగే స్ట్రక్చరల్ మీటింగు సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు కావలసిన కనీస వేతనాలు జీవో, ఇతర సమస్యల పరిష్కారానికి ఉద్యమాల చేపట్టాలని నిర్ణయించుకున్నట్లుగా తెలిపారు.ఈ సమావేశంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఇన్చార్జిగా ముష్కి సమ్మయ్య, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా బుర్ర తిరుపతి, కొత్తగూడెం రీజన్ కార్యదర్శిగా యర్రగాని కృష్ణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎస్కే.అక్బర్ఆలీ, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ఖాన్, నాయకులు దేవరకొండ శంకర్, కిష్టాఫర్, కే.సురేష్, గౌస్, శనగారపు శ్రీనివాస్, ఎంఆర్సి.రెడ్డి, కె.రాజారత్నం, జెట్టి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మహేష్, బల్మూర్

**– హర్షం వ్యక్తం చేసిన మండల అధ్యక్షులు పేటేటి**



ములకలపల్లి, సూర్య (మేజర్న్యూస్) – కాంగ్రెస్ రాష్ట్ర ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మహేష్కుమార్గేడ్, బల్మూర్ వెంకట్ని ప్రకటించడం పట్ల ములకలపల్లి మండల అధ్యక్షులు పేటేటి నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మహేష్, బల్మూర్ని ప్రకటించినందుకు రాష్ట్ర, కేంద్ర కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు, బి.సత్యనారాయణ, ఎ.సత్యనారాయణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు పి.రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.జహీర్, కార్యకర్తలు కె.నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాస్, ఎస్.సురేష్, ఎస్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరమ్మత్తుల పనులు పరిశీలించిన బిఆర్ఎస్ నేత రావులపల్లి



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–భద్రాచలం పట్టణ%శీ% చర్ల రోడ్డులో గల ఎమ్మెల్యే కార్యాలయం గత ప్రభుత్వంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే వీరయ్య ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంగా ఉన్న ఆ కార్యాలయం బిఆర్ఎస్ పార్టీ నుంచి భద్రాచలం ఎమ్మెల్యేగా విజయకేతనం ఎగిరివేసిన శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు క్యాంప్ కార్యాలయం గా మార్చబడిన క్రమంలో జరుగుతున్న మరమ్మతుల పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్ చరవాణి ద్వారా అధికారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్. కోలా రాజు.ఐనాల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 23న జరిగే ఎస్ఎఫ్ఐ మహాసభను జయప్రదం చేయండి

**– ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు రామ్చరణ్, నాగకృష్ణ**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – ఈ నెల 23న జరిగే ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం టౌన్ మహాసభను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకూరి రామ్చరణ్, మందా నాగకృష్ణలు కోరారు. శుక్రవారం స్థానిక ప్రజా సంఘాల జిల్లా కార్యాలయం మంచికంటి భవనంలో జరిగిన ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కొత్తగూడెం పట్టణంలో ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పరిష్కారానికై, సంక్షేమ హాస్టల్ల సమస్యల పరిష్కారానికై అనేక పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. గత సంవత్సర కాలంలో జరిగిన కార్యక్రమాలు, ఉద్యమ అభివృద్ధి సమీక్షించుకొని ఈ మహాసభలో నూతన కర్తవ్యాలను తీసుకొనున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ మహాసభ ఈ నెల 23న పులిపాటి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జరగనుందని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యకర్తలు జిల్లా నాయకత్వం హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు సాగర్, శిరీష పాల్గొన్నారు.

## ఎస్పిని మర్యాద పూర్వకంగా కలిసిన టిఎన్జిఓ నాయకులు

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్న్యూస్) – టిఎన్జిఓ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అమరనెని రామారావు ఎస్పి రోహిత్ రాజ్ని తన కార్యాలయములో మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా ఎస్పి ఉద్యోగులందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి భాకాంక్షలు తెలియచేశారు. ఉద్యోగులందరూ విద్య వైద్యం రంగంలో అభిరుద్ధికి తోడ్పడుతూ ప్రభుత్వ అన్ని సంక్షేమ రంగాలలో అందరం కలిసి కట్టుగా పనిచేసి అబిరుద్ది చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు రామ్ నర్సయ్య, జి.ఉష, తాలూకా అధ్యక్షులు యం.విజయలక్ష్మి, ప్రతీక్, అప్పారావు, నరేందర్, మహేష్, ఇమంత్, శ్రీనివాస్, పాషా, రాములు, కల్యాణి, నాగాశ్రి, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సేవలు అభినందనీయం -ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )- అంగన్వాడీ సిబ్బంది చిన్నారుల ఆలనా, పాలనాలో సేవలు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మహిళా శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిని అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా ప్రభుత్వం మార్చినందున ఉత్తర్వులు ప్రతులు అందచేయు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ సిబ్బంది సేవలను అభినందించారు. ప్రభుత్వం నిర్ధేశించిన అన్ని భాద్యతలను అంగన్వాడీ సిబ్బంది ఎంతో నేర్పుతో, ఓపిగా చేస్తుంటారని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే చాలా బాధ్యతాయుత పోస్టుల్లో ఉన్నారని చెప్పారు. 3 నెలల నుండి 6 సంవత్సరాలున్న వయస్సున్న చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంటారని, బాల్యం నుండే సంస్కారం నేర్పే బాద్యతలు అంగన్వాడీ సిబ్బంది తీసుకున్నారని చెప్పారు. ఎంతో ఓర్పుతో చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో ఆహారాన్ని అందిస్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర పోషిస్తున్నారని అన్ని బాధ్యతలు మీపై ఉన్నాయని చెప్పారు. గర్భిణిల స్థాయి నుండి బాలితంల వరకు మీ సేవలు ఎంతో విలువైనవని చెప్పారు.మీరు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుపడుతుందని చెప్పారు. చిన్నారులను బావి, భారతపౌరులుగా తీర్చిదిద్దే గురుతర భాద్యత మీపై ఉందని, సంఘటితంగా మనందరం ముందుకుపోవాలని చెప్పారు. వేతన పెంపుదల కోసం ఎన్నో పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. మిని నుండి ప్రధాన అంగన్వాడి కేంద్రాలుగా ఏర్పాటు కావడం వల్ల టీచర్లుకు సహాయకులు సైతం ఉంటారని చెప్పారు. ఆడపిల్లలు సరస్వతి, మహాలక్ష్మి, గృహాలక్ష్మి తదితర దేవతామూర్తులని, మహిళ సంతోషంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుందని చెప్పారు.భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గర్భిణి నుండి ప్రసవం వరకు అంగన్వాడీ సిబ్బంది సేవలు అభినందనీయమని చెప్పారు. జిల్లాలోని 626 మిని అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడి కేంద్రాలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలు ద్వారా ప్రీ స్కూల్,పౌష్టికాహారం అందించడం జరుగుతుందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు ద్వారా గర్భిణిలు, బాలింతలకు అలాగే చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తు ఆరోగ్యవంతమైన సమ సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో తాను వైద్యునిగా పనిచేసిన అనుభవం ఉందని, అట్టి ప్రాంతాల్లో ప్రజలు రక్తహీనతతో



భాదపడుతుంటారని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలు ద్వారా పోషకాహారం అందిస్తుండటంతో ఆరోగ్యం మెరుగుపడినట్లు చెప్పారు. మాతా శిశు మరణాల నియంత్రణలో అంగన్వాడీ సిబ్బంది సేవలు ఎంతో అభినందనీయమని చెప్పారు. గర్భిణి నుండే మహిళల ఆరోగ్య పరిరక్షణకు, రక్తహీనత నిర్మూనకు ఎనలేని సేవలు అందిస్తున్నారని చె ప్పారు. మిని అంగన్వాడీలను అప్గ్రేడ్ చేయడం వల్ల సిబ్బందికి వేతనాలు కూడా పెరుగుతాయని, మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు అభినందించారు. మారు మూల గ్రామాలున్న మన జిల్లా ప్రజలకు అంగన్వాడీ సిబ్బంది సేవలు చాలా అవసరమని, మరింత ఉత్సాహంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం మిని అంగన్వాడీ కేంద్రాలు ప్రధాన కేంద్రాలుగా ఏర్పాటు చేసిన ఉత్తర్వుల ప్రతులను అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డాక్టర్ రాంబాబు, మహిళా సంక్షేమ అధికారి వేల్పుల విజేత,అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్బంగా కోర్టులో ఆటలపోటీలు



**- ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా జడ్జి పాటిల్ వసంత్**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) - జిల్లా కోర్టు భవన సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆటల పోటీల్ని శుక్రవారం ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కోర్టు భవన సముదాయం ప్రాంగణంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదుల గుమస్తాలకి ఆటల పోటీల్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, మొదటి అదనపు జిల్లా జడ్జి శ్యాంశ్రీ, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, ఫస్ట్ ఎడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్కుమార్ మక్కడ్, ఉపాధ్యక్షులు దుంద్రా రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, జాయింట్ సెక్రెటరీ కాసాని రమేష్, సాంస్కృతిక, ఆటల కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాస యుగేందర్, మహిళా ప్రతినిధి మనోరమ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అన్నపూర్ణ, సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది, న్యాయవాదుల గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలు మొదటిగా లెమన్ అండ్ స్పూన్ ఆటని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జండా ఊపి ప్రారంభించారు.



తర్వాత మహిళలకి మ్యూజికల్ చైర్ ఆటని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ఫస్ట్ ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. సుచరిత ఆటని ఆడి ప్రారంభించారు. తర్వాత క్యారమ్స్ డబుల్స్ ఆటని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, బారసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, ప్రధాన కార్యదర్శి రావిలాలా రామారావు ప్రారంభించారు.

# సామాజిక మార్పుకోసమే బాలోత్సవ్ కార్యక్రమాలు

**-జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన డి ఈ ఓ వెంకటేశ్వర చారి**

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో బాలోత్సవ్ చిల్డ్రన్స్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కథ -కవితా -కార్యాశాలను భద్రాద్రి జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర చారి శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు వాసిరెడ్డి రమేష్ బాబు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ.. బాలోత్సవ్ కార్యక్రమాలు సామాజిక మార్పుకు, పురోగతికి ఉపకరిస్తాయి అన్నారు. దానిలో భాగంగానే సాహిత్యం ప్రధాన భూమిక పోషిస్తుందని వివరించారు. బాలబాలికలలో సాహిత్య అభిలాషను కలిగించడానికి ఈ కార్యక్రమం



నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మాతృభాష గొప్పతనం పై సోదాహరణంగా వివరించారు. తెలుగు భాష మీద పట్టు ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థులు కవులుగా, రచయితలుగా, కళాకారులుగా తయారవుతారని తెలిపారు. అనంతరం ప్రముఖ కవి దివి కుమార్ కార్యాశాలలోనే పాల్గొంటున్న కవులను రచయితలను పరిచయం చేశారు. వారికి దిశానిర్దేశం గావించారు. తదనంతరం విద్యార్థులకు కథ కవిత తరగతులుగా విభజించి కవులు రచయితలు శిక్షణను అందించారు సుమారు 350 మంది విద్యార్థిని, విద్యార్థులు ఎనిమిది తొమ్మిది పదవ తరగతి సంబంధించిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.రెండు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రామకృష్ణారెడ్డి మన్నే, ఏలియా, స్వర్ణ కిలారి, కోసూరి రవికుమార్, కట్టుకోజ్వల రమేష్, మధుసూదనరావు, సూర్యనారాయణ, మల్సూర్లు కార్యక్రమానికి వ్యాఖ్యాతిగా వ్యవహరించారు.

# మున్సిపల్ చైర్మన్పై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఫిబ్రవరి 5న బల నిరూపణ

**- తీర్మానం పై సంతకాలు పెట్టిన ప్రజా ప్రతినిధులకు నోటీసు జారీ**
**- ఫిబ్రవరి 5న తేదీన బలపరీక్ష కోసం ప్రత్యేక సమావేశం నిర్వహణ**





ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) - ఇల్లందు పురపాలక చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పై 19 మంది కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం పై ఫిబ్రవరి 5న కొత్తగూడెం కలెక్టరేట్లో బల నిరూపణ జరగనుంది. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా అవిశ్వాస తీర్మానం పై సంతకాలు పెట్టిన 19 మంది వార్డు కౌన్సిలర్లకు ఫిబ్రవరి 5న కలెక్టరేట్కు రావాలని నోటీసులు జారీ చేశారు. గత రెండేళ్ల క్రితం కౌన్సిలర్లు చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పై అప్పటి కలెక్టర్ అనుదీప్ దురిషెట్టి కి అవిశ్వాస తీర్మానాన్ని అందజేశారు. నాలుగేళ్ల కాలం పూర్తి కావడం కాకపోవడంతో కలెక్టర్ అనుదీప్ అవిశ్వాస తీర్మానాన్ని స్వీకరించలేదు. అనంతరం మళ్లీ ఈనెల 11న 19 మంది కౌన్సిలర్ల సంతకాలతో ప్రస్తుత జిల్లా కలెక్టర్ కు నోటీసు అందజేయగా పరిశీలన అనంతరం ఫిబ్రవరి ఐదుకు బల నిరూపణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు తన విధి నిర్వహణలో మహిళా కౌన్సిలర్లను చులకనగా చూశాడని, పురపాలకానికి సంబంధించిన కాంట్రాక్టు పనులను తన సమీప బంధువులకు అప్పచెప్పారని వారు అవిశ్వాస తీర్మానంలో పేర్కొన్నారు.బంధువులకు అప్పచెప్పారని వారు అవిశ్వాస తీర్మానంలో పేర్కొన్నారు.

# బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకోవాలి

**-టిడిపి నాయకులు అజీమ్...**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ ):- భద్రాచలం పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ బెల్టు షాపుపెట్టి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జోరుగా సాగసాగిస్తున్నారు... సామాన్యుడిని దోచుకుంటు గుడి బడి అని తేడా లేకుండ మద్యం ఏరులై పారుతుంటే చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని వెంటనేబెల్ట్ షాపులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకుడు అజీమ్ డిమాండ్ చేశారు...భద్రచలం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట పాత్రికేయులతో మాట్లాడుతూ బెల్టుషాపులకు అన్ని రకాల మద్యం బాటిళ్లు అధిక మొత్తంలో ఎం.ఆర్.పి ధరలకే ఇస్తున్నారని బెల్టుషాపుల నిర్వాహకులు ఒక్కొక్క క్వార్టర్ పై యాభై రూపాయలు అధికంగా వసూలు చేస్తూ మద్యం ప్రియుల జేబులు కొల్లగొడుతున్నారని అన్నారు. ఈ విషయం పై భద్రాచలం ఎక్సైజ్ సిఐ మున్నీసా బేగం కు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై అర్థం ఏమిటని ఘాటుగాఆయన స్పందించారు.. తక్షణమే జిల్లా ఎక్సైజ్ అధికారులు స్పందించి భద్రాచలం పట్టణంలో నిర్వహించబడుతున్న బెల్టుషాపు లుఎత్తివేయాలని మద్యం ప్రియుల నుండి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న బెల్ట్ షాపుల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే కూనంనేని కి ఘన సన్మానం



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-కొత్తగూడెం జమాతే ఇస్లాం హింద్ కార్యాలయంలో లో గురువారం కొత్తగూడెం అల్ జమాత్ ముస్లిం మైనారిటీస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతు తన గెలపుకు సహకరించి ప్రతి ఒక్కరు కి ధన్యవాదాలు తెలిప్యారు. అనంతరం ముస్లింల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ సన్మాన సభలో రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి,జమాత్ ఇస్లాం హింద్ సభ్యులు ఫారుక్,ఆబిద్ హుస్సేన్,అబ్దుల్ రబ్,అహేలే హదీస్ జావేద్,అమీర్,మహమ్మద్ కమర్,ఫాషన్ టైలర్ రహీం, సీనియర్ జర్నలిస్ట్ వహాబ్, వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

